# 1. సందడే - సందడి

పాఠం



వంకాయ పెండ్లి కుదిరింది
కూరగాయల సందడి చూడండి
ఆనపకాయ రంగులు వేసింది
మునగకాయ ముగ్గులు పెట్టింది

పాలకూర పందిరి వేసింది
అరటికాయ అన్నం పెట్టింది
బంగాళదుంప బజ్జీలు చేసింది
తమలపాకు తాంబూలమిచ్చింది

జామకాయ జడలు వేసింది
పనసపండు పూలు పెట్టింది
బత్తాయి బట్టలు తెచ్చింది
బెండకాయ బ్యాండు కొట్టింది

టమాటా తాళి కట్టింది
ఉల్లిపాయ ఊరేగించింది
నన్నూ పిలిచారని
గుమ్మడికాయ గంతులు వేసింది.

© SCERT not to be republished



## వినండి - మాట్లాడండి



(అ) పాఠంలో ఏ ఏ కూరగాయలు, పండ్లు ఉన్నాయి?

(ఆ) మీకు ఇష్టమైన పండ్లు, కూరగాయల పేర్లు చెప్పండి.

(ఇ) పెళ్ళి ఎవరెవరికి జరిగింది?

(ఈ) వంకాయపెళ్ళికి ఎవరెవరు వచ్చారు?

(ఉ) పెళ్ళికూతురిని ఎవరెవరు ముస్తాబు చేశారు?

(ఊ) 'సందడే - సందడి' గేయాన్ని లయబద్ధంగా పాడండి. అభినయించండి.

(ఎ) కింది గేయాన్ని పొడిగించండి.

టమాటా తాళి కట్టింది
ఉల్లిపాయ ఊరేగించింది
నన్నూ పిలిచారని
గుమ్మడికాయ గంతులు వేసింది.
నన్ను పిలిచారని పొట్లకాయ................
నేనూ వచ్చానని దొండకాయ.................
..................................................



© SCERT not to be republished



## చదవండి

(అ) కింది వర్ణమాలను చూడండి. అక్షరాలను చదవండి.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | | | |
| | ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | అం | అః | | | |
| క | ఖ | గ | ఘ | ఙ | చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ |
| ట | ఠ | డ | ఢ | ణ | త | థ | ద | ధ | న | | |
| ప | ఫ | బ | భ | మ | య | ర | ల | వ | | | |
| | శ | ష | స | హ | ళ | ఱ | | | | | |

వర్ణమాలలోని ఏ ఏ అక్షరాలు పాఠంలో ఉన్నాయో చూసి వాటికి '◯' చుట్టండి. పదాలను చదవండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఆ) కింది వాక్యాలను గేయంలో గుర్తించండి. గీత గీయండి.



- ఆనపకాయ రంగులు వేసింది.
- బంగాళదుంప బజ్జీలు చేసింది.
- పనస పండు పూలు పెట్టింది.
- ఉల్లిపాయ ఊరేగించింది.

(ఇ) పాఠంలో కొన్ని కూరగాయల పేర్లు ఉన్నాయి? వాటికింద గీత గీయండి.

(ఈ) పాఠంలో 'వేసింది', 'పెట్టింది' వంటి పదాలు మరికొన్ని ఉన్నాయి. వాటికింద గీత గీయండి.

(ఉ) కింది పదాలు చదవండి. గీత గీసిన అక్షరాలలో తేడా గుర్తిస్తూ చదవండి.

| | | | |
|---|---|---|---|
| పటం | – కంఠం | అల | – ఆట |
| దయ | – ధనం | ఇల | – ఈగ |
| సంగం | – సంఘం | ఉమ | – ఊడ |
| కంచం | – పింఛం | ఎకరం | – ఏతం |
| జలం | – ఝషం | ఒక | – ఓడ |
| డమరు | – ఢంకా | బలం | – భయం |
| లత | – రథం | పలక | – ఫలం |



© SCERT not to be republished

(ఊ) కింది చిత్రాలకు పేర్లు రాయండి. ఆ పదాలు ఉపయోగించి వాక్యాలు చెప్పండి.

 ______

 ______

 ______

 ______

 ______

 ______

 ______

 ______

(ఎ) ఎలుకతోక ఆట : కింది పదాలు చదవండి. పదంలోని చివరి అక్షరంతో మొదలయే పదాలను ఎలుక తోకతో కలపండి.



కడవ  పండగ  రంపం

లత  వల  కంకణం

తగరం  గడప  పనస  సంతకం

(ఏ) కింది అక్షరాలను సరిచేసి పదాలు రాయండి.

ఉదా: 1. పఆనయకా  ఆనపకాయ

2. యకావం ______________________

3. టిరయఅకా ______________________

4. పళగాబందుం ______________________

5. నసప ______________________

6. మాటటా ______________________



© SCERT not to be republished

(ఐ) కింది బొమ్మల పేర్లను గళ్లలో రాయండి. తమాషా చూడండి.

1. 

2. 

3. 

4. 

| | |
|---|---|
| 1. | |
| 2. | |

| | |
|---|---|
| 3. | |
| 4. | |



## రాయండి



(అ) వర్ణమాలలోని అక్షరాలను పాఠంలో గుర్తించి కింది గళ్లలో రాయండి. వాటితో ఏర్పడే 2, 3, 4 అక్షరాల పదాలు రాయండి.

| ర | జ | య | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు |
|---|---|---|
| ఉదా: అల | పనస | తలగడ |
| అర | అమల | అలమర |
| ______________ | ______________ | ______________ |
| ______________ | ______________ | ______________ |
| ______________ | ______________ | ______________ |
| ______________ | ______________ | ______________ |

(ఆ) కింది వాక్యాలు చదవండి. బొమ్మ బదులు పేర్లు చేర్చి వాక్యాలు రాయండి.

ఉదా:  పెండ్లి జరిగింది.

వంకాయ పెండ్లి జరిగింది.

1.  తాళి కట్టింది.

..............................................................................................

..............................................................................................

2.  పూలు తెచ్చింది.

..............................................................................................

..............................................................................................

3.  అన్నం పెట్టింది.

..............................................................................................

..............................................................................................

© SCERT not to be republished

(ఇ) "మనం చదవగలం" వాక్యంలోని అక్షరాలతో కొత్త పదాలు రాయండి.

ఉదా: మంచం

(ఈ) కింది అక్షరాలతో మొదలయే పదాలు రాయండి.

| క | అ | మ | ఊ | బ |
|---|---|---|---|---|
| ఉదా: కడవ | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |

© SCERT not to be republished

(ఉ) కిందివాటిలో ఏదైనా ఒక కూరగాయ బొమ్మ గీయండి. రంగులు వేయండి. దాన్ని గురించి రెండు వాక్యాలు రాయండి.



# 2. దీపావళి

పాఠం



దీపావళి వచ్చెరా
సందడినే తెచ్చెరా
పిల్లలు భలే మెచ్చెరా
పెద్దలకిది నచ్చెరా
సీత ప్రమిద తెచ్చెరా
దీపం వెలిగించెరా
దీపాలను చూడరా
వెలుగులనే నింపెరా
చిలిపి శీను వచ్చెరా
చిచ్చుబుడ్డి కాల్చెరా

టపాకాయ చూడరా
ఢాం ఢాం అని పేలెరా
చంటిపాప చేతితో
కాకరొత్తి పట్టెరా
చురచురమని వెలిగెరా
చిన్నిపాప నవ్వెరా
అమ్మ వచ్చి అందరికీ
లడ్డూ మిఠాయి పంచెరా



## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని బొమ్మను చూడండి. ఎవరు ఏం చేస్తున్నారో చెప్పండి.

(ఆ) దీపావళి పండుగరోజు ఏం చేస్తారో చెప్పండి.

(ఇ) మీకు ఏ ఏ టపాకాయలు అంటే ఇష్టమో చెప్పండి.

(ఈ) దీపావళి గేయాన్ని లయబద్ధంగా పాడండి. అభినయం చేయండి.

(ఉ) కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి.

1. ప్రమిదను తెచ్చింది ఎవరు?
2. చిచ్చుబుడ్డిని కాల్చింది ఎవరు?
3. టపాకాయ ఎలా పేలింది?
4. మిఠాయిలను ఎవరు పంచారు?
5. మీకు తెలిసిన మిఠాయిల పేర్లు చెప్పండి.





## చదవండి

©SCERT not to be republished

(అ) కింది అక్షరాల మధ్య తేడా గుర్తిస్తూ చదవండి. వీటితో రెండక్షరాలు, మూడక్షరాలు, నాలుగక్షరాల పదాలు చెప్పండి. వాటితో వాక్యాలు చెప్పండి.

| | |
|---|---|
| గ | గా |
| ట | టా |
| డ | డా |
| త | తా |
| మ | మా |
| య | యా |
| శ | శా |
| ష | షా |
| స | సా |
| హ | హా |
| ళ | ళా |

| | |
|---|---|
| ర | రా |
| ద | దా |
| వ | వా |
| క | కా |
| ప | పా |

| | |
|---|---|
| న | నా |
| బ | బా |
| చ | చా |
| ల | లా |
| జ | జా |

| | |
|---|---|
| డి | డీ |
| సి | సీ |
| ది | దీ |
| ని | నీ |
| లి | లీ |
| శి | శీ |

| | |
|---|---|
| టి | టీ |
| కి | కీ |
| మి | మీ |
| పి | పీ |
| చి | చీ |

| | |
|---|---|
| ళి | ళీ |
| గి | గీ |
| జి | జీ |
| తి | తీ |
| బి | బీ |
| యి | యీ |
| రి | రీ |
| వి | వీ |
| షి | షీ |
| హి | హీ |

ఉదా: తాత    పిలక

కాయ    మిరప

జాజి    బీరకాయ

(ఆ) కింది పదాలు చదవండి. గీత గీసిన అక్షరాల మధ్య గల తేడాను గుర్తిస్తూ చదవండి.

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| కలం | - | కాలం | రమ | - | రామ | పిలక | - | పీక |
| గద | - | గాలం | వరం | - | వారం | తిరగలి | - | తీగ |
| జడ | - | జామ | సవరం | - | సాగరం | సిపాయి | - | సీసా |
| నడక | - | నావ | హలం | - | హారం | శివ | - | శీకాయ |
| తల | - | తాత | చిలక | - | చీమ | కిటికీ | - | కీటకం |
| పదం | - | పాదం | గిలక | - | గీత | జలగ | - | జాలరి |

(ఇ) కింద ఇచ్చిన పదాలలో గీతగీసిన అక్షరాన్ని సరిచేసి చదవండి. రాయండి.

ఉదా: కిటకం - కీటకం

1) జితం ____________
2) రయి ____________
3) దిపం ____________
4) బిరకాయ ____________
5) కిరిటం ____________
6) పపాయి ____________
7) మమిడి ____________
8) టపకాయ ____________
9) దిపావళి ____________
10) పాలసిసా ____________

(ఈ) కింది వాక్యాలను, పదాలను గేయంలో గుర్తించండి, చదవండి.



- సందడినే తెచ్చెరా
- వెలుగులనే నింపెరా
- ఢాం ఢాం అని పేలెరా
- పిల్లలు భలే మెచ్చెరా.

(ఉ) పాఠంలోని టపాకాయల పేర్లకు, పిల్లల పేర్లకు '◯' చుట్టండి.

(ఊ) పాఠంలో వచ్చెరా, తెచ్చెరా వంటి పదాలు మరికొన్ని ఉన్నాయి. వాటిని చదవండి. రాయండి.

..........................................................................................

..........................................................................................



..........................................................................................

©SCERT not to be republished

(ఏ) కింది అక్షరాలు కలిపి చదవండి. పదాలు రాయండి.

ఉదా : పాప

పా — ప, ట, క, ర

గి — లక, రి, రిజ, రీశం

బీ — ర, ద, గం, జం

సీ — మ, త, సా, సం



## రాయండి

(అ) కింది పట్టికలోని అక్షరాలకు ా, ి, ీ చేర్చి రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ా | | | | | | | | | | | | | | | | | | | | | |
| ి | | | | | | | | | | | | | | | | | | | | | |
| ీ | | | | | | | | | | | | | | | | | | | | | |

(ఆ) పై గళ్లలో ✓, ా, ి, ీ గల అక్షరాలు రాశారు కదా! వీటితో మీరు ఎన్ని పదాలు రాయగలరో వాటిని కింది ఖాళీలలో రాయండి.

| ✓ | ా | ి | ీ |
|---|---|---|---|
| ఉదా: వల | కాయ | చిలక | పీత |

© SCERT not to be republished

(ఇ) బొమ్మలకు బదులుగా పదాలతో కింది వాక్యాలు రాయండి.

1.  తింటే కారం

..............................................................................................................

..............................................................................................................

2. ఈ  రంగు నలుపు

..............................................................................................................

..............................................................................................................

3. నాకు  పండు కావాలి.

..............................................................................................................

..............................................................................................................

4. ఈ  మా పాపది

..............................................................................................................

..............................................................................................................

(ఈ) ✓, ా, ి, ీ అక్షరాలతో ఏర్పడే ఊర్లపేర్లు, మనుషులపేర్లు రాయండి.

© SCERT not to be republished

(ఉ) కింది గళ్లలోని అక్షరాలను చదవండి. వాటిలోని పదాలు రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| సొ | చి | దీ | పొ | వ | ళి |
| ర | లు | పం | ప | డ | వ |
| కా | క | ర | న | ట | న |
| యు | సీ | త | స | పా | జ |
| అ | సా | వా | సం | కా | రం |
| ఆ | న | ప | కా | యు | పం |

ఉదా: దీపం ____________

కాకర ____________

____________ ____________

____________ ____________

____________ ____________

____________ ____________

(ఊ) కింది బొమ్మను చూడండి. మీరూ గీయండి. దాన్ని గురించి కొన్ని వాక్యాలు రాయండి.





© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

# 3. జాబిల్లి రావే!



పాఠం



శివకు రెండేళ్లు ఉంటాయి. ఒకరోజు రాత్రి శివ అన్నం తినలేదు. అమ్మ ఎంత బుజ్జగించినా వినలేదు. మారాం చేశాడు. శివను ఎత్తుకొని అమ్మ పెరట్లోకి వెళ్లింది. చందమామను చూపించింది. చందమామను చూపిస్తూ...





చందమామ రావే జాబిల్లి రావే!
కొండెక్కి రావే గోగుపూలు తేవే!
బండెక్కి రావే బంతిపూలు తేవే!
తేరుమీద రావే తేనెపట్టు తేవే!
పల్లకిలో రావే పాలు పెరుగు తేవే!
పరుగెత్తి రావే పనసపండు తేవే!
అలయకుండ రావే అరటిపండు తేవే!
అన్నిటినీ తేవే అందరికీ ఇయ్యవే! అని పాడింది.

శివ ఏడుపు మానాడు. అన్నం తిన్నాడు.

© SCERT not to be republished





## వినండి - మాట్లాడండి

(అ) ఎప్పుడయినా మీరు చందమామను చూశారా? చందమామ ఎప్పుడు కనిపిస్తాడు?

(ఆ) అమ్మ శివకోసం చందమామను ఏమేమి తెమ్మని అడిగింది?

(ఇ) శివ అన్నం తినకుండా మారాం చేస్తే, వాళ్లమ్మ 'చందమామ రావే...' అని పాట పాడింది కదా! మరి నీవు ఎప్పుడైనా మారాం చేశావా? అప్పుడు మీ అమ్మ ఏం చేసింది?

(ఈ) 'చందమామ రావే జాబిల్లి రావే' గేయాన్ని లయబద్ధంగా పాడండి. అభినయించండి.

(ఉ) కింది గేయాన్ని పొడిగించండి.

కారెక్కి రావే.......................................

గుర్రమెక్కి రావే.......................................

.......................................................

.......................................................





## చదవండి

(అ) పాఠంలో కింది పదాలు ఎక్కడెక్కడున్నాయో చూసి వాటి చుట్టూ '◯' చుట్టండి.

చందమామ, పాలు, పెరుగు, తేనె, బంతిపూలు, పనస, అరటి

(ఆ) పాఠంలో వాక్యంచివర ఉండే పదాలు గుర్తించండి. వాటిని చదవండి, రాయండి.

ఉదా: ఉంటాయి,తినలేదు,జాబిల్లిరావే. .......................................................

.......................................................

.......................................................

.......................................................

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఇ) కింది అక్షరాలలోని తేడా గుర్తిస్తూ చదవండి.

| ు | ూ | | ె | ే | | ొ | ో |
|---|---|---|---|---|---|---|---|
| కు | కూ | | పె | పే | | కొ | కో |
| చు | చూ | | తె | తే | | జొ | జో |
| లు | లూ | | డె | డే | | చొ | చో |
| టు | టూ | | నె | నే | | దొ | దో |
| డు | డూ | | గె | గే | | పొ | పో |
| రు | రూ | | మె | మే | | బొ | బో |
| సు | సూ | | కె | కే | | మొ | మో |
| ము | మూ | | వె | వే | | యొ | యో |

(ఈ) పదాలు చూడండి. కింద గీత గీసిన అక్షరాలలో తేడాను గుర్తిస్తూ చదవండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| కుడుము | కూతురు | గెలుపు | గేదె | కొడుకు | కోడలు |
| కాటుక | గుంటూరు | మెరక | మేక | గొడుగు | గోడ |
| తుపాకి | తూనీగ | జెండా | జేబు | మొసలి | మోకాలు |
| మునగ | మూకుడు | తెలుగు | తేలు | దొండ | దోస |
| పులుపు | పూలు | నెల | నేల | నొసలు | నోరు |

(ఉ) కింది గీతగీసిన అక్షరాలను సరిచేసి పదాలు చదవండి. రాయండి.

1) తెలు ____________________
2) జిలెబి ____________________
3) రుపాయి ____________________
4) దుకణం ____________________
5) కొడలు ____________________
6) తునీగ ____________________
7) తెలగు ____________________
8) తెనెటీగ ____________________
9) మొకాలు ____________________
10) గొగుపూలు ____________________

© SCERT not to be republished



## రాయండి

**(అ) కింది అక్షరాలకు గుణింతాలను రాయండి.**

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ు | | | | | | | | | | | | | | | | | | | | | |
| ూ | | | | | | | | | | | | | | | | | | | | | |
| ృ | | | | | | | | | | | | | | | | | | | | | |
| ౄ | | | | | | | | | | | | | | | | | | | | | |
| ొ | | | | | | | | | | | | | | | | | | | | | |
| ో | | | | | | | | | | | | | | | | | | | | | |

**(ఆ) పై గళ్లలోని అక్షరాలను ఉపయోగించి పదాలు రాయండి.**

ఉదా : పాలు    పూలు    గెల    తేనె    కొండ    కోటి

**(ఇ) కింది బొమ్మల పేర్లు చెప్పండి. వాటితో వాక్యాలు రాయండి.**






1. ..........

2. ..........

3. ..........

4. ..........

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

**(ఈ) బొమ్మలకు బదులుగా పదాలతో కింది వాక్యాలు రాయండి.**

1.  కు విషం కొండిలో ఉంటుంది.

తేలుకు విషం కొండిలో ఉంటుంది.

2.  పండుగ మా బడిలో బాగా జరిగింది.

3. వాన పడితే  కావాలి.

4.  గంతులు వేసింది.

5. పాపకు 

దొరికింది.

© SCERT not to be republished

**(ఉ) కింది గళ్లలోని అక్షరాలను చదవండి. వాటితో ఏర్పడే పదాలు రాయండి.**



| | | | | |
|---|---|---|---|---|
| కొ | టో | మే | తి | మో |
| డి | మె | కో | సం | ద |
| స | డు | నా | పి | క |
| లు | ర | కు | నె | గూ |
| కూ | ల | తే | టు | కా |

ఉదా: మెడ తేలు

(ఊ) కింది పదాలలోని అక్షరాలను చదవండి. ప్రతి అక్షరంతో మొదలయ్యే పదాలు రాయండి.

ఉదా: పలక

| ప | ల | క |
|---|---|---|
| పడవ | లవంగం | కడప |
| | | |
| | | |
| | | |

నడత

| న | డ | త |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |

(ఎ) వార్తాపత్రికలో మీ కిష్టమైన బొమ్మను కత్తిరించి అతికించండి. దాన్ని గురించి రాయండి.



© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

# 4. కోతి గౌను



**పాఠం**



కోతి పుట్టినరోజంట

ధాం ధాం ధాం

కొత్త గౌను వేసెనంట

ధాం ధాం ధాం

తలను చక్కగ దువ్వెనంట

ధాం ధాం ధాం

పౌడరు తెల్లగ పూసెనంట

ధాం ధాం ధాం

© SCERT not to be republished

సైకిలెక్కి టౌనుకు వెళ్ళె

ధాం ధాం ధాం

దారిలోన పైసలు దొరికె

ధాం ధాం ధాం





పైసలు తెచ్చి సైదులుకిచ్చె

ధాం ధాం ధాం

సైదులు ఇచ్చె రైలుబొమ్మ

ధాం ధాం ధాం

© SCERT not to be republished



సైకిలు పైన రయ్యిన వచ్చె

ధాం ధాం ధాం

రైలుబొమ్మతో ఆడెనంట

ధాం ధాం ధాం



## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని బొమ్మలు చూడండి. కోతి ఏమేమి పనులు చేసిందో చెప్పండి?



(ఆ) కోతి ఏమి కొన్నది? మీరు బజారుకు వెళితే ఏమేం కొంటారు?

(ఇ) మీకు ఏ బొమ్మంటే ఇష్టం? ఎందుకో చెప్పండి.





(ఈ) గేయాన్ని లయబద్ధంగా అభినయిస్తూ పాడండి.

(ఉ) కింది గేయాన్ని పొడిగించండి.

చిట్టి పుట్టిన రోజంట ఢాం ఢాం ఢాం — మామ ఇచ్చె ....................................

పొట్టి గౌను వేసెనంట ఢాం ఢాం ఢాం — ....................................................

మామ ఇంటికి పోయెనంట ఢాం ఢాం ఢాం — ....................................................



## చదవండి

(అ) కింది పదాలను చదవండి. వీటిలో గేయంలో ఉన్న పదాలను గుర్తించి '◯' చుట్టండి.

1. గౌను 2. సైకిలు 3. పైరు 4. టౌను 5. పౌడరు

6. మైలు 7. టైరు 8. లైటు 9. పైసలు 10. నౌక

(ఆ) కింది అక్షరాలను, పదాలను చదవండి.

| ై | ౌ |
|---|---|
| కై | కౌ |
| గై | గౌ |
| చై | చౌ |
| జై | జౌ |
| టై | టౌ |
| డై | డౌ |
| తై | తౌ |
| దై | దౌ |
| నై | నౌ |

| ై | ౌ |
|---|---|
| పై | పౌ |
| బై | బౌ |
| మై | మౌ |
| యై | యౌ |
| రై | రౌ |
| లై | లౌ |
| వై | వౌ |
| శై | శౌ |
| సై | సౌ |

| ై | ౌ |
|---|---|
| కైక | కౌలు |
| గైడు | గౌను |
| టైరు | టౌను |
| జైలు | జౌళి |
| డైరీ | గోడౌను |
| తైలం | తౌడు |
| నైరుతి | నౌక |
| మైకు | మౌనం |
| దైవం | దౌడు |

©SCERT not to be republished

**(ఇ) కింది వాక్యాలు చదవండి.**



నా పేరు మౌనిక.

మా తాత గారి పేరు గౌరీపతి.

మా ఊరు మైలారం.

మా తాతగారి ఊరు హైదరాబాదు.

నేను మా తాతగారి ఊరికి పోయాను.

గోలకొండ కోట చూశాను.

**(ఈ) కింది వాక్యాలు చదవండి. సరైనవాటికి 'ఔను' అని, కానివాటికి 'కాదు' అని రాయండి.**

1. ఉడత జామకాయ తింటుంది. ( )
2. రైలు గాలిలో ఎగురుతుంది. ( )
3. కాకి రంగు తెలుపు. ( )
4. నేను రెండో తరగతి. ( )
5. ఈగ, దోమ ఒకటే. ( )



© SCERT not to be republished

**(ఉ) కింది వాక్యాలను చదవండి. గీత గీసిన అక్షరాలను సరిచేసి రాయండి.**

1. లలిత గను ఎరుపు ____________________
2. ఆకుకూరలు చాలా చక ____________________
3. మన రాజధాని హదరాబాదు ____________________
4. అమీనా టనుకు పోయింది. ____________________



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ



## రాయండి

**(అ) కింది అక్షరాలతో గుణింతాలు రాయండి.**

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ై | | | | | | | | | | | | | | | | | | | | | |
| ౌ | | | | | | | | | | | | | | | | | | | | | |

పై అక్షరాలతో పదాలు రాయండి.

ఉదా: రైలు ........ గౌను ........ ........ ........

........ ........ ........ ........

**(ఆ) బొమ్మలకు బదులుగా పదాలతో వాక్యాలు రాయండి.**

1. నేను  లో మైసూరుకు పోయాను.

..........................................................................................

..........................................................................................

2. గౌరి  రంగు ఎరుపు.

..........................................................................................

..........................................................................................

3.  టైరులో గాలి పోయింది.

..........................................................................................

..........................................................................................

**(ఇ) కింది గళ్లలో ఉన్న పదాలు గుర్తించండి. రాయండి. వాటిని ఉపయోగించి వాక్యాలు చెప్పండి.**

| | | | | |
|---|---|---|---|---|
| ల | కై | గౌ | మై | కు |
| నౌ | క | ర | తై | లం |
| న | చౌ | మ | దై | రై |
| మౌ | పై | కం | లై | లు |

ఉదా: మైకు

________________

________________

________________

________________



© SCERT not to be republished

(ఈ) కింది ప్రశ్నలు చదవండి. జవాబులు రాయండి.



అ. కోతి టౌనుకు దేనిపైన పోయింది? ______________

ఆ. కోతికి దారిలో ఏం దొరికాయి? ______________

ఇ. కోతి ఏమి కొంది? ______________

ఈ. కోతి ఏమి వేసుకుంది? ______________

(ఉ) కింది సైకిలు బొమ్మ గీయండి. దాన్ని గురించి రాయండి.





© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

# 5. భైరవుడు

## పాఠం

అనగనగా ఒక రాజు. ఆయన పేరు సుధాముడు. ఆ రాజు చాలా బలవంతుడు. పొరుగు రాజులకు అతడంటే చాలా భయం. తనను ఢీకొనేవాడెవడూ లేడనుకునేవాడు. ఈ భూమండలానికి



© SCERT not to be republished

నేనే రాజును అనుకునేవాడు. ఒకరోజు సుధాముడు అడవికి వేటకు పోయాడు. ఎలుగుబంటితో భీకరంగా పోరాడాడు. పోరులో అతని కంఠానికి బలమైన గాయమయింది.

తన గాయం నయంచేసినవారికి బహుమతి ఇస్తానని రాజు దండోరా వేయించాడు.

ఆ దండోరాను భైరవుడు అనే యువకుడు విన్నాడు. రాజును కాపాడాలనుకొని బయలుదేరాడు. కొండకోనలు తిరిగాడు. శిఖామణి అనే మునిని కలిశాడు. ఆయన 'సుగంధ మూలిక' ఒకటి ఇచ్చాడు. భైరవుడు దానిని తీసుకొని రాజును చేరాడు. గాయం నయంచేశాడు.

సుధాముడు సంతోషించాడు. భైరవుడికి బహుమతిని ఇచ్చాడు.



© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ



## వినండి - మాట్లాడండి

(అ) 'భైరవుడు' కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

(ఆ) ఎలుగుబంటి అడవిలో ఉంటుంది కదా! అడవిలో ఉండే మరికొన్ని జంతువుల పేర్లు చెప్పండి.

(ఇ) శిఖామణి అనే ముని సుగంధమూలికను ఇవ్వకపోతే ఏమి జరిగేది?

(ఈ) భైరవుడి స్థానంలో నీవే ఉంటే ఏం చేసేవాడివి?



## చదవండి

(అ) పాఠంలోని మనుషుల పేర్లను గుర్తించి '◯' చుట్టండి. ఆ పదాలను చదవండి.

(ఆ) కింది పదాలను చదవండి. గీత గీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తిస్తూ చదవండి.

| | | | |
|---|---|---|---|
| 1. | భీముడు - బీరువా | 6. | ధూళి - దూది |
| 2. | భోజనం - బోరుబావి | 7. | ఖాళీ - కాళి |
| 3. | ఘూమి - బూర | 8. | ఢాకా - డాబా |
| 4. | ఘోరము - గోరు | 9. | ధార - దారం |
| 5. | రఘు - రంగు | 10. | ఫలం - పలక |

(ఇ) కింది పేర్లను చదవండి. అందులో మీ స్నేహితులపేర్లు ఉన్నాయేమో చూడండి. గుర్తించండి.

| | | | |
|---|---|---|---|
| 1. భీమయ్య | 6. రోజీ | 11. ఖాజావలి | 16. భూమిక |
| 2. భీమారావు | 7. సింధు | 12. ధరణి | 17. రఫీ |
| 3. భూషణం | 8. సింధూజ | 13. సుధారాణి | 18. సుభాని |
| 4. రఘు | 9. భారతి | 14. లూథరు | 19. భవాని |
| 5. భానుమతి | 10. ఖాశిం | 15. నీలకంఠ | 20. నాగఫణి |

(ఈ) కింది వాక్యాలు చదవండి. ఖ, ఛ, ఠ, ఘ, భ లతో ఉన్న పదాలకు '◯' చుట్టండి.

1. శంకరుడు శంఖం ఊదాడు.
2. నెమలి పింఛం అందంగా ఉంటుంది.
3. కమఠం అంటే తాబేలు
4. ఆకాశంలో మేఘం ఉంది.
5. శీను భైరవుడి కథ చదివాడు.



©SCERT not to be republished

(ఉ) కింది పేరా చదవండి. 'భ' గుణింతం ఉన్న పదాలకు '◯' చుట్టండి.

భారతదేశం విశాలమైనది. ఇది ఆసియా ఖండంలో ఉంది. భరతుడు అనే రాజు ఈ దేశాన్ని పాలించాడు. అందువల్ల మన దేశానికి భారతదేశం అని పేరు వచ్చింది. మన భూమి వేదభూమి.

(ఊ) కింది వాక్యాలు చదవండి. పదంలో కింద గీత గీసిన అక్షరం సరిచేసి రాయండి.

1. సుధముడు వేటకు పోయాడు. ______________________

2. భరవుడు సింధూర మూలికకోసం వెతికాడు. ______________________

3. సుధాముని కంఠనికి గాయమయింది. ______________________

4. శిఖమణి ఒక ముని. ______________________

5. రాజు ఎలుగుబంటితో బీకరంగా పోరాడాడు. ______________________

(ఎ) కింది గడులలోని అక్షరాలను కలపండి. పదాలు రాయండి - చదవండి.

| | | |
|---|---|---|
| భా | ష | ఉదా: భాష |
| | మ | ______________ |
| | గం | ______________ |
| | రతం | ______________ |
| | రవి | ______________ |

| | | |
|---|---|---|
| భూ | మి | ఉదా: భూమి |
| | తం | ______________ |
| | దేవి | ______________ |
| | గోళం | ______________ |
| | షణం | ______________ |

(ఏ) కింది వాక్యాలు చదవండి. పాఠం ఆధారంగా ఒప్పో, తప్పో చెప్పండి.

1. రాజు భైరవుడికి బహుమతి ఇచ్చాడు.

2. భైరవుడు ఎలుగుబంటితో భీకరంగా పోరాడాడు.

3. శిఖామణి సుధాముడికి సుగంధమూలికను ఇచ్చాడు.

4. పొరుగు రాజులకు సుధాముడంటే చాలా భయం.

5. సుధాముడు దండోరా వేయించాడు.



© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ



## రాయండి

(అ) కింది అక్షరాలకు గుణింతాలు రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఖ | | | | | | | | | | | | |
| ఘ | | | | | | | | | | | | |
| ఛ | | | | | | | | | | | | |
| ఝ | | | | | | | | | | | | |
| ఠ | | | | | | | | | | | | |
| ఢ | | | | | | | | | | | | |
| థ | | | | | | | | | | | | |
| ధ | | | | | | | | | | | | |
| ఫ | | | | | | | | | | | | |
| భ | | | | | | | | | | | | |

© SCERT not to be republished

(ఆ) గళ్లలో ఉన్న పదాలు గుర్తించండి. రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| భీ | ఢం | భా | ర | తం |
| ము | కా | ర | ఘో | న |
| డు | భ | తి | రం | వ |
| ట | యం | భో | జ | నం |
| భూ | ష | ణం | వ | మ |

ఉదా: ఢంకా

________________

________________

________________

________________

________________

## (ఇ) కింది ఆధారాలను చదివి గళ్లను పూరించండి.

ఆధారాలు:

1. పలకపై దీనితో రాస్తారు.
2. నలుపు రంగు పక్షి
3. కుక్కను దేనితో కడతారు.
4. నాలుకతో దీనిని తెలుసుకుంటాం.
5. బకాసురుని చంపిన బలశాలి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | | | బ | | |
| 2 | | | కా | | |
| 3 | | | సు | | |
| 4 | | | రు | | |
| 5 | | | డు | | |

## (ఈ) కింది పదాలు చదవండి. చూడకుండా రాయండి.

భారతదేశం    సుధాముడు    భోజనం

శంఖం    భైరవుడు    రఘుపతి



## (ఉ) సుధాముడి గురించి రెండు మూడు వాక్యాలు రాయండి.

......................................................................................................

......................................................................................................

......................................................................................................

......................................................................................................

......................................................................................................

......................................................................................................

© SCERT not to be republished


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

# 6. చిట్టి చిట్టి మిరియాలు



## పాఠం

చిట్టి చిట్టి మిరియాలు
చెట్టుకింద పోసి
పుట్టమట్టి తెచ్చి
బొమ్మరిల్లు కట్టి
అల్లవారింటికి
చల్లకు పోతే

అల్లవారి కుక్క
భౌ భౌ మన్నది
నా కాళ్ళ గజ్జెలు
ఘల్లు ఘల్లు మన్నవి.
చంకలో పాపాయి
క్యారు క్యారు మన్నది.



## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయించండి.

(ఆ) పాఠంలోని బొమ్మను చూడండి. ఏమేమి కనిపిస్తున్నాయో చెప్పండి.

(ఇ) 'బంకమట్టి'తో ఏమేం చేస్తారు? మట్టితో చేసిన వస్తువులు మీ ఇంట్లో ఏమేమి ఉన్నాయి?

(ఈ) కవ్వంతో చిలుకుతూ చల్ల చేస్తున్నట్టుగా అభినయం చేయండి.

(ఉ) కింది గేయాన్ని పొడిగించండి.

అల్లవారి కుక్క భౌ భౌ మన్నది
చంకలో పాపాయి క్యారు క్యారు మన్నది
కలుగులోన ఎలుకపిల్ల ..............................
గంపకింది కోడిపెట్ట ..............................
..............................
..............................



©SCERT not to be republished

## చదవండి

(అ) కింది పదాలు చదవండి. పాఠంలో ఉన్నవాటిని గుర్తించి వాటిచుట్టూ '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| 1. చెట్టు | 2. బంకమట్టి | 3. చిట్టి చిట్టి మిరియాలు | 4. చల్ల |
| 5. పిల్లి | 6. బల్లి | 7. మల్లెపూలు | 8. పాప |

(ఆ) కింది పదాలలో గీత గీసిన అక్షరానికి అదే అక్షరం ఒత్తు చేర్చి చదవండి. రాయండి.

 చెటు ..........................

 పుట ..........................

 పిలి ..........................

 ంలి ..........................

 పొటేలు ..........................



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఇ) కింది అక్షరాలను కలుపుతూ పదాలు చదవండి. రాయండి.

పి, పు, అ, గి → ట్ట
______
______
______
______

రొ, పె, క, ము → ట్టె
______
______
______
______

బ, చ, పి, పు → ల్ల
______
______
______
______

చె, త, బ, న → ల్లి
______
______
______
______

(ఈ) కింది వాక్యాలు గబ గబ చదవండి.

గోడమీద బల్లిపిల్ల – బల్లకింద పిల్లిపిల్ల

చెట్టుమీద పాలపిట్ట – చెట్టుకింద పాముపుట్ట

గట్టుమీద రావిచెట్టు – గట్టుకింద రేగుచెట్టు





© SCERT not to be republished

(ఉ) కింది పదాలు వాక్యాలలో ఎక్కడ ఉండాలో చూసి రాయండి.

| పెట్టింది, పట్టింది, చల్లింది, అల్లింది. |
|---|

ఉదా: అనిత గింజలు చల్లింది.

1. గిరిజ పూలదండ ______
2. పావని రజనికి బొట్టు ______
3. పాము ఎలుకను ______

(ఊ) కింది పదాలు చదవండి. వాటి వరసను సరిచేసి వాక్యాలు రాయండి.

1. కట్టింది పట్టుచీర పల్లవి.

..........................................................................................

..........................................................................................



2. ఉంటాయి తెల్లగా మల్లెపూలు

..........................................................................................

..........................................................................................



3. చింతకాయ ఉంటుంది పుల్లగా

..........................................................................................

..........................................................................................



4, కోడిపిల్ల ఎగరలేదు పైకి

..........................................................................................

..........................................................................................





## రాయండి

(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతం రాయండి. అవి ఉండే పదాలు రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ట్ట | ట్టా | | | | | | | | | | | |
| ల్ల | ల్లా | | | | | | | | | | | |

| ట్ట | ల్లి | ట్టు | ల్లె |
|---|---|---|---|
| ఉదా: కట్ట | పిల్లి | అట్టు | పల్లె |
| ____________ | ____________ | ____________ | ____________ |
| ____________ | ____________ | ____________ | ____________ |
| ____________ | ____________ | ____________ | ____________ |



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

© SCERT not to be republished

(ఆ) కింది బొమ్మలకు పేర్లు రాయండి. వాటితో వాక్యాలు చెప్పండి, రాయండి.

  

  

1. 

2. 

3. 

4. 

5. 

6. 

© SCERT not to be republished

(ఇ) చెట్టుకు సంబంధించిన పదాలు రాయండి.





(ఈ) కింది బొమ్మను చూడండి. దాన్ని గురించి రాయండి.



© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

# 7. పొట్టేలు కన్నతల్లి గొర్రె గొర్రె

## పాఠం



పొట్టేలు కన్నతల్లి గొర్రె గొర్రె

దున్నపోతు కన్నతల్లి బర్రె బర్రె

ఉమ్మెత్తకాయ తింటె వెర్రె వెర్రె

కాకిరెట్ట మీద పడితె కర్రె కర్రె



మిరపకాయ కొరికితే చుర్రె చుర్రె

బురదలోన కాలు వేస్తె పుర్రె పుర్రె

ముందుపళ్లు ఊడిపోతె తొర్రె తొర్రె

తొర్రి నోట్లొ అంబలిపోస్తె జుర్రె జుర్రె

© SCERT not to be republished

## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.

(ఆ) వర్షం వస్తే బురదగా ఉంటుంది. నీవెప్పుడైనా బురదలో నడిచావా? అప్పుడు నీకేమనిపించింది?

(ఇ) దున్నపోతుకు కొమ్ములుంటాయా? కొమ్ములుండే జంతువుల పేర్లు చెప్పండి.

(ఈ) మిరపకాయతో ఏమేమి చేస్తారు?

(ఉ) తింటే కారంగా ఉండేవాటి పేర్లు చెప్పండి?

(ఊ) గేయాన్ని పొడిగించండి.

మిరపకాయ కొరికితే చుర్రే చుర్రే

చింతకాయ తింటే..............................

కాకరకాయ తింటే..............................

..................................................

..................................................



## చదవండి

(అ) గొర్రే గొర్రే, బర్రే బర్రే లాంటి ప్రాసపదాలు గేయంలో ఏమేమి ఉన్నాయో వాటిని గుర్తించి కింద గీత గీయండి.

(ఆ) కింది పదాలను తప్పులు లేకుండా చదవండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | కర్ర | - | తొర్ర | 7. | అన్న | - | వెన్న |
| 2. | బొర్రాగుహలు | - | ఎర్రావు | 8. | చిన్ని | - | పిన్ని |
| 3. | మర్రి | - | జెర్రి | 9. | కన్ను | - | జున్ను |
| 4. | బర్రె | - | గొర్రె | 10. | వెన్నెల | - | చిన్నెలు |
| 5. | గుర్రం | - | మొహర్రం | 11. | చిన్నారి | - | పొన్నారి |
| 6. | కుర్రవాడు | - | బుర్రకథ | 12. | అన్నెం | - | పున్నెం |

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఇ) కింది పదాలలో గీత గీసిన అక్షరాలలో తేడాలు గుర్తిస్తూ చదవండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | కనతల్లి | - | కన్నతల్లి | 4. | మరి | - | మర్రి |
| 2. | జురె | - | జుర్రె | 5. | గనేరు | - | గన్నేరు |
| 3. | అనం | - | అన్నం | 6. | గొరె | - | గొర్రె |

(ఈ) కింది వాక్యాలను ధారాళంగా చదవండి.



1. వెంకన్న వెన్న తిన్నాడు.
2. మర్రితొర్రలో పావురం ఉంది.
3. కర్రి ఆవుకు చిన్న దూడ పుట్టింది.
4. గిన్నెలో ఆవుపాలు ఉన్నాయి.
5. నిన్న మా అన్న ఊరికి పోయాడు.

(ఉ) కింది వాక్యాలు చదవండి - ఇలాంటివి మరికొన్ని అడగండి.



బల్లి, పిల్లి ఒకటేనా?

పుట్ట, బుట్ట ఒకటేనా?

మర్రి, జెర్రి ఒకటేనా?

వెన్న, జున్ను ఒకటేనా?



## రాయండి

(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతం రాయండి. అవి ఉండే పదాలు రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ్ర | ్రా | | | | | | | | | | | |
| న్న | న్నా | | | | | | | | | | | |

ఉదా : కర్ర

© SCERT not to be republished

(ఆ) కింది పదాలకు సరైన చోట ఒత్తులు చేర్చి రాయండి.



1. పూలబుట ..................
2. నలకాకి ..................
3. జునుపాలు ..................
4. గొరెల మంద ..................
5. జీలకర ..................
6. వెనపూస ..................

(ఇ) 'ట్ట', 'ర్రి', 'న్న', 'ల్లి' చివరగా వచ్చే పదాలు రాయండి.

| అట్ట | మర్రి | అన్న | బల్లి |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

© SCERT not to be republished

(ఈ) బొమ్మకు తగిన పదాలతో వాక్యాలు రాయండి.

1.  లో  ఉన్నాయి.

.......................................................................................

.......................................................................................

2. గాంధీ తాత చేతిలో  ఉంది.

.......................................................................................

.......................................................................................



3.  లో  ఉంది.

.......................................................................................

.......................................................................................



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

**(ఉ) బొమ్మలు ఆధారంగా వాక్యాలు రాయండి.**



అనగా అనగా అడవిలో ఒక ................ ఉన్నది.

దానిమీద ...................., .................. ఉన్నాయి.

కాకి ..............తో గూడు ........................

పిచ్చుక పీచుతో ......................... కట్టింది.

ఒకరోజు వాన పడింది. కాకి గూడు .........................

కాకి ................ ఇంటికి పోయింది. పిచ్చుకను ................ అని అడిగింది.

కాకి ..................................................................

..................................................................

..................................................................

..................................................................

..................................................................

..................................................................

..................................................................

..................................................................

© SCERT not to be republished

# పిచ్చుక - గాలిపటం



చదువు - ఆనందించు

1



పిచ్చుక పిల్ల తనకు గాలిపటం కావాలని మారాం చేసింది.

2



తల్లి ఉల్లిపాయను అడిగి ఉల్లిపొరను తెచ్చింది.

3



సాలీడును అడిగి దారం తెచ్చింది.

4



తుమ్మ చెట్టును అడిగి జిగురు తెచ్చింది.

5



కొబ్బరి చెట్టును అడిగి ఈనెలు తెచ్చింది. గాలిపటం చేసింది.

6



పిచ్చుక పిల్ల ఆనందంతో గాలిపటం ఎగరేసింది.

©SCERT to be published



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

# 8. బావా! బావా! పన్నీరు



## పాఠం



బావా! బావా! పన్నీరు
బావను పట్టుకు తన్నేరు



వీధీ వీధీ తిప్పేరు
వీసెడు గంధం పూసేరు



చావడి గుంజకు కట్టేరు
చప్పిడి గుద్దులు గుద్దేరు



పట్టెమంచం వేసేరు
పాతిక గుద్దులు గుద్దేరు
నులకమంచం వేసేరు
నూరు గుద్దులు గుద్దేరు!



## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయించండి.

(ఆ) పాఠంలోని బొమ్మలను చూడండి. ఏం జరుగుతున్నదో చెప్పండి.

(ఇ) బంధువులంటే చుట్టాలు. మీ బంధువుల పేర్లు కొన్ని చెప్పండి.



## చదవండి



(అ) బొమ్మను చూడండి. దానికి సంబంధించిన వాక్యాలు పాఠంలో గుర్తించండి. చదవండి.

(ఆ) పన్నీరు, తన్నేరు వంటి ప్రాసపదాలు గేయంలో గుర్తించండి. చదవండి.

(ఇ) కింది పదాలు చదవండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ముద్ద | - | గద్ద | కప్ప | - | గొప్ప |
| చద్ది | - | రద్దీ | దుప్పి | - | చప్పిడి |
| గద్దె | - | మిద్దె | చెప్పు | - | పప్పు |
| కన్ను | - | మన్ను | ఉప్పెన | - | కుప్పెలు |

(ఈ) కింది పదాలలో గీత గీసిన అక్షరాలలో తేడాలు గుర్తిస్తూ చదవండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | ముద | - | ముద్ద | 4. | కప | - | కప్ప |
| 2. | గుదులు | - | గుద్దులు | 5. | తిపేరు | - | తిప్పేరు |
| 3. | మదెల | - | మద్దెల | 6. | కపు | - | కప్పు |



© SCERT not to be republished

(ఉ) కింది పదాలు చదవండి. జతపరచండి. రాయండి.

| | | | |
|---|---|---|---|
| 1. | ఎద్దుల | మోత | 1. ......................... |
| 2. | మద్దెల | బండి | 2. ......................... |
| 3. | పప్పు | జత | 3. ......................... |
| 4. | చెప్పుల | చారు | 4. ......................... |

(ఊ) కింది అక్షరాలను కలుపుతూ పదాలు చదవండి. రాయండి.

అ, పొ, చె, మె → ట్టు
__________
__________
__________
__________

ఎ, ము, గు, ప → ద్దు
__________
__________
__________
__________

మొ, కు, చి, తె → ప్ప
__________
__________
__________
__________

మి, గ, అ, వి → ద్దె
__________
__________
__________
__________

© SCERT not to be republished

(ఎ) కింది వాక్యాలలో కొన్ని అక్షరాలకు ఒత్తులు లేవు. సరయిన ఒత్తులు చేర్చండి. చదవండి.

1. చెటు తొరలో పాలపిట
2. ఎదుల బండి పోతూ ఉంది.
3. పెదలమాట చదిమూట
4. ఉపులేని పపు చపగా ఉంటుంది.





## రాయండి

**(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతం రాయండి. అవి ఉండే పదాలు రాయండి.**

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ద్ద | ద్దా | | | | | | | | | | | |
| ప్ప | ప్పా | | | | | | | | | | | |

ఉదా: ద్ద – గద్ద, ద్ది – చద్ది, ప్ప – మొప్ప, ప్పు – ఉప్పు, ద్దు – ఎద్దు

**(ఆ) బొమ్మలకు బదులుగా పదాలతో వాక్యాలు చదవండి. రాయండి.**

1.  బెకబెక అంటుంది. ..........................

2. తాత  కొన్నాడు. ..........................

3. పాప  లో చూసి బొట్టుపెట్టుకుంది. ..........................

4.  బండిని లాగుతుంది. ..........................

**(ఇ) కింది గళ్లలోని అక్షరాలతో పదాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| అ | క | ము | వె |
| గ | న్న | ఉ | ప్పు |
| సు | ప్ప | ల్ల | ద్ద |
| ర్ర | ప | ట్ట | ం |

ఉదా: అల్లం



**(ఈ) కింది వాక్యాలలోని పదాల వరసను సరిచేసి అందంగా గీతలలో రాయండి.**

1. పెట్టింది సీత దుద్దులు చెవులకు.

..............................................................................................

..............................................................................................

2. దుప్పటి తమ్ముడికి కప్పాడు మారుతి.

..............................................................................................

..............................................................................................

3. భవాని కుట్టింది అద్దాలు పావడాకు.

..............................................................................................

..............................................................................................

4. చెప్పకూడదు ఎప్పుడూ అబద్ధాలు ఎవరూ.

..............................................................................................

..............................................................................................

© SCERT not to be republished

**(ఉ) కింది పదాలు ఆధారంగా వాక్యాలు రాయండి.**

ఉదా: గట్టు – చెట్టు

గట్టు పైన చెట్టు ఉంది.

1. చెట్టు – పిట్ట

..............................................................................................

..............................................................................................

2. పిట్ట – పుల్లలు

..............................................................................................

..............................................................................................

3. పుల్లలు – గూడు

..............................................................................................

..............................................................................................

4. పిట్ట – పిల్ల

..............................................................................................

..............................................................................................

# స్నేహం



**చదువు - ఆనందించు**




ఒక కుందేలు, కోతి స్నేహంగా ఉండేవి.




ఒక రోజు కుందేలు బావిలో పడిపోయింది.




అది కోతి చూసింది.




కోతి ఊడను పట్టుకొని వేలాడింది.




కుందేలు కోతి తోకను పట్టుకుంది.




కోతి తోకను పట్టుకొని కుందేలు పైకి చేరింది.

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

# 9. వచ్చే వచ్చే...



## పాఠం



వచ్చే వచ్చే మబ్బులు వచ్చె
వచ్చిన మబ్బులు వానను తెచ్చె
వచ్చిన వాన పంటలు ఇచ్చె
పంటల తోటి పండుగ వచ్చె

వచ్చే వచ్చే బస్సు వచ్చె
బస్సులోన మామ వచ్చె
వచ్చిన మామ గజ్జెలు తెచ్చె
గజ్జెలు తెచ్చి బుజ్జికి ఇచ్చె







## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయించండి.

(ఆ) గేయంలోని బొమ్మలను చూడండి. ఎవరెవరున్నారో, ఏం చేస్తున్నారో చెప్పండి.

(ఇ) మీరు బస్సు ఎక్కి ఏ ఏ ఊర్లు వెళ్లారు?

(ఈ) వాన వస్తే మీకు ఏమి చేయాలనిపిస్తుంది?

(ఉ) మీకు తెలిసిన వానపాట పాడండి.

(ఊ) కింది బొమ్మను చూడండి. చెప్పండి.





1. వానకు తడవకుండా ఉండాలంటే ఏమి చేస్తావు?
2. గొడుగులాగ గాలికి ఎగిరిపోయేవి ఇంకొన్ని చెప్పండి.



## చదవండి

(అ) టీచర్ చెప్పిన వాక్యాలను గేయంలో గుర్తించండి. చదవండి.

(ఆ) మామ వచ్చాడు, గజ్జెలు తెచ్చాడు అని అర్థం వచ్చే వాక్యాలు గేయంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

(ఇ) కింది పదాలు తప్పులు లేకుండా ధారాళంగా చదవండి.

| | | | |
|---|---|---|---|
| మచ్చ | పుచ్చకాయ | మజ్జిగ | బజ్జీలు |
| పచ్చిక | పిచ్చుక | గుజ్జు | గజ్జెలు |
| కుచ్చులు | నిచ్చెన | బుజ్జి | కజ్జికాయ |
| లచ్చన్న | బచ్చలికూర | విస్సన్న | అస్సాం |
| సజ్జ | బుజ్జాయి | లస్సీ | బుస్సీ |
| | | బస్సు | సరస్సు |



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఈ) కింది పదాలలో గీత గీసిన అక్షరాలలో తేడాను గుర్తిస్తూ చదవండి.

1. నిచెన - నిచ్చెన
2. పిచుక - పిచ్చుక
3. బసు - బస్సు
4. వయసు - వయస్సు
5. మజిగ - మజ్జిగ
6. బుజిమేక - బుజ్జిమేక

(ఉ) పదాలు జతపరచండి. వాక్యాలు రాయండి.

| | |
|---|---|
| 1. పూలసజ్జలో | గాలి తుస్సుమంది. |
| 2. బస్సు టైరులో | ముద్దబంతి పూలు ఉన్నాయి. |
| 3. పంటచేలో | పట్టుచీర ఉంది. |
| 4. అట్టపెట్టెలో | పైరు వేశారు. |

పూలసజ్జలో ముద్దబంతి పూలు ఉన్నాయి.

© SCERT not to be republished



## రాయండి

(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతం రాయండి. అవి ఉండే పదాలు రాయండి.

| | ్ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| చ | చ్చ | చ్చా | | | | | | | | | | | |
| జ | జ్జ | జ్జా | | | | | | | | | | | |
| స | స్స | స్సా | | | | | | | | | | | |

ఉదా: బుజ్జి

(ఆ) కింది వాక్యాలలో బొమ్మలకు బదులు పదం ఉంచి వాక్యాలు రాయండి. చదవండి.

1. ఎర్ర  వచ్చింది. ........................................

2. తాత  విరిగింది. ........................................

3.  బజ్జీలు కారంగా ఉంటాయి. ........................................

4. కర్ర  గట్టిగా ఉంటుంది. ........................................

5. పాప కాలి  ఘల్లుమన్నాయి. ........................................

(ఇ) కింది గళ్లలోని అక్షరాలతో వచ్చే పదాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| స | బొ | మ | పి |
| స్సు | గ | చ్చు | బు |
| చ్చి | క | బ | జ్జ |
| ప | ట్ట | జ్జి | చ్చ |

ఉదా: పిట్ట

(ఈ) ఇలాంటి వాక్యాలు రాయండి.

ఉదా: మల్లెపూవు తెల్లన

1. ________________ తెల్లన
2. ________________
3. ________________

ఉదా: ముద్దబంతి పచ్చన

1. ________________ పచ్చన
2. ________________
3. ________________

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఉ) కింది పదాలను జతపరచండి. సొంతవాక్యాలలో రాయండి.

| | | |
|---|---|---|
| భోజనం | గూడు | ఉదా: రవి భోజనం చేయాలని హోటలుకు వెళ్లాడు. |
| కాకి | హోటలు | ........................................ |
| పులి | పంటలు | ........................................ |
| వానలు | నీడ | ........................................ |
| కథలు | జంతువు | ........................................ |
| చెట్టు | పాటలు | ........................................ |

© SCERT not to be republished

(ఊ) కింది గేయాన్ని చదవండి. పొడిగించి రాయండి.



వచ్చె వచ్చె మామ వచ్చె

వచ్చిన మామ గజ్జెలు తెచ్చె



వచ్చె వచ్చె తాత వచ్చె

వచ్చిన తాత........................................

వచ్చె వచ్చె........................................



వచ్చిన ........................................

........................................

(ఎ) కింది బస్సు బొమ్మను పూర్తిగా గీయండి. రంగులు వేయండి. బస్సు గురించి రాయండి.



..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

© SCERT not to be republished

(ఏ) పదాల వేట.



- ముగ్గురు ఒక జట్టుగా ఏర్పడండి.
- మూడు చీటీలపై ఒక్కొక్క దానిపై 2, 3, 4 సంఖ్యలు రాయండి.
- చీటీలు మడిచి జట్టు మధ్యలో వేయండి. ఒక్కో చీటీ తీసుకొని ఆ చీటీపై ఉన్న అంకె ప్రకారం పాఠంనుండి అన్ని అక్షరాల పదాలు రాయండి. 2 సంఖ్య వచ్చినవారు 2 అక్షరాల పదాలు, 3 సంఖ్య వచ్చినవారు 3 అక్షరాల పదాలు, 4 సంఖ్య వచ్చినవారు 4 అక్షరాల పదాలు రాయాలి. ఇలా ఆటను కొనసాగించాలి. చివరికి ఎవరు ఎక్కువ పదాలు రాస్తే వారు విజేత.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

# 10. గువ్వకు ముక్కెర



## పాఠం





గువ్వకు జరమమ్మా
రాతిరి బువ్వే తినలేదు
ముక్కుకు ముక్కెర కావాలంటది
ముక్కు చూపుతూ నడవాలంటది
గువ్వకు జరమమ్మా
రాతిరి బువ్వే తినలేదు.
నడుముకు ఒడ్డాణం కావాలంటది
నడుము తిప్పుతూ నడవాలంటది
గువ్వకు జరమమ్మా
రాతిరి బువ్వే తినలేదు
కాళ్ళకు గజ్జెలు కావాలంటది
కాళ్ళు తిప్పుతూ తిరగాలంటది
గువ్వకు జరమమ్మా
రాతిరి బువ్వే తినలేదు.

© SCERT not to be republished



## వినండి - మాట్లాడండి



(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.



(ఆ) గువ్వ ఏమేమి కావాలని అడిగింది?

(ఇ) గువ్వ రాత్రి బువ్వ ఎందుకు తినలేదు?



(ఈ) నువ్వే గువ్వ స్థానంలో ఉంటే ఏం కోరుకుంటావు?

(ఉ) జ్వరం వచ్చినపుడు నీకేమనిపిస్తుంది?





## చదవండి

(అ) కావాలంటది, నడవాలంటది... ఇలాంటి ప్రాసపదాలు గేయంలో ఉన్నాయి. ఆ పదాలున్న వాక్యాలు చదవండి. పాఠంలో వాటి కింద గీత గీయండి.

(ఆ) కింది పదాలు చదవండి.

| | | | |
|---|---|---|---|
| అక్క | ముక్కు | అవ్వ | నువ్వులు |
| వక్క | ఉక్కు | గువ్వ | కవ్వం |
| చొక్కా | తక్కెడ | తువ్వాలు | దువ్వెన |
| ఎక్కాలు | ముక్కోటి | జువ్విచెట్టు | బువ్వ |
| చక్కిలిగింత | దిక్కు | నవ్వు | పువ్వు |

(ఇ) కింది పదాలలో తేడాను గుర్తిస్తూ చదవండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | గువ | - | గువ్వ | 5. | బువ | - | బువ్వ |
| 2. | ముకెర | - | ముక్కెర | 6. | ముకు | - | ముక్కు |
| 3. | నక | - | నక్క | 7. | మువ | - | మువ్వ |
| 4. | కుక | - | కుక్క | 8. | దువెన | - | దువ్వెన |

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఈ) కింది గేయం చదవండి. అభినయం చేసి చూపండి.



చెన్నాపురం చెరుకు ముక్క
నీకో ముక్క నాకో ముక్క
భీమునిపాలెం బిందెల జోడు
నీకో బిందె నాకో బిందె
బంగినపల్లి మామిడి పండు
నీకో పండు నాకో పండు

(ఉ) కింది మాటలు గబగబా చదవండి.



చిక్కు లెక్క
చెక్క ముక్క
అక్క ముక్కెర
అవ్వకు బువ్వ
ముసి ముసి నవ్వు
టక్కరి నక్క
మువ్వల సవ్వడి
రవ్వల దండ
గులాబి పువ్వు
గువ్వల జంట

(ఊ) కిందివాటిలో పదాలవరసను సరిచేసి వాక్యాలు రాయండి.



1) లలిత లెక్కపెట్టింది గవ్వలు
2) తల కావాలి దువ్వెన దువ్వుకోడానికి
3) రంగన్న ఎక్కి చెట్టు కోశాడు కాయలు
4) పుట్టింది ఆవుకు దూడ
5) అవ్వ కవ్వంతో చిలికింది పెరుగు.

............................................................................................................
............................................................................................................
............................................................................................................
............................................................................................................
............................................................................................................
............................................................................................................
............................................................................................................
............................................................................................................
............................................................................................................
............................................................................................................

© SCERT not to be republished



## రాయండి

(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతాలు రాయండి. అవి ఉండే పదాలు రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్క | క్కా | | | | | | | | | | | |
| వ్వ | వ్వా | | | | | | | | | | | |

ఉదా: అక్క ______ ______ ______

______ ______ ______ ______

______ ______ ______ ______

(ఆ) గళ్లలోని అక్షరాలతో పదాలు రాయండి.



ఉదా: అవ్వ ______

| | | | |
|---|---|---|---|
| బు | ము | కు | కొ |
| గు | వ | ఉ | వ్వ |
| క్క | క్కు | వ్వు | ఎ |
| న | అ | ర | చె |

______ ______

______ ______

______ ______

______ ______

______ ______

(ఇ) కింది పదాలలో ఒత్తులు లేవు. ఒత్తులు చేర్చి పదాలను సొంత వాక్యాలలో రాయండి.

ఉదా: బుట బుట్ట : బుట్టలో పూలు ఉన్నాయి.

1. జలెడ ........ : ........................

2. చకెర ........ : ........................

3. నవు ........ : ........................

4. బజీ ........ : ........................

5. గువ ........ : ........................

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఈ) కింది గేయాన్ని చదవండి. పొడిగించి గీతలలో రాయండి.

బంతిపువ్వు భారతికంట.

చామంతి పువ్వు చెల్లాయికంట.

తామర పువ్వు తమ్ముడి కంట.

మందార పువ్వు మా అక్క కంట.





..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

© SCERT not to be republished

(ఉ) గేయాన్ని చదవండి. పొడిగించి రాయండి.

గువ్వకు జరమమ్మా రాతిరి బువ్వే తినలేదు

చేతికి గాజులు.................................

.................................................

వేలికి .........................................

.................................................

చెవికి .........................................

.................................................

.................................................

.................................................

.................................................

















(ఊ) ఈమె పేరు రాధ. రాధ ఏ ఏ నగలు పెట్టుకుందో చూడండి. వాక్యాలు రాయండి.




ఉదా: రాధ ముక్కుకు ముక్కెర పెట్టుకుంది.

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

# 11. ముత్యాల చెమ్మ చెక్క



## పాఠం



చెమ్మ చెక్క చేరడేసి మొగ్గ
అట్లు పొయ్యంగ ఆరగించంగ
ముత్యాల చెమ్మ చెక్క ముగ్గు లెయ్యంగ
రత్నాల చెమ్మ చెక్క రంగులెయ్యంగ
పగడాల చెమ్మ చెక్క పందిరెయ్యంగ
పందిట్లో మాబావ పెళ్లి చెయ్యంగ
సుబ్బరాయుడి పెళ్లి చూసి వద్దాం రండి
మా ఇంట్లో పెళ్లి మళ్లి వద్దాం రండి.



## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయించండి.

(ఆ) పాఠంలోని బొమ్మలో పిల్లలు ఏంచేస్తున్నారో చెప్పండి.

(ఇ) మీ స్నేహితులతో ఆటలాడేటప్పుడు పాడే పాటలు కొన్ని పాడండి.

(ఈ) మీరు ఎప్పుడయినా అట్లు తిన్నారా? మీ అమ్మ అట్లు ఎలా చేస్తుందో చెప్పండి.

(ఉ) మీకు నచ్చిన ఆట ఏది? అది ఎలా ఆడతారు?



## చదవండి

(అ) కింది పదాలు చదవండి. గేయంలో అవి ఎక్కడ ఉన్నాయో గుర్తించి '◯' చుట్టండి.

ముత్యాలు, అట్లు, ముగ్గు, రంగులెయ్యంగ.

(ఆ) కింది పదాలు చదవండి.

| | | | |
|---|---|---|---|
| అమ్మ | అమ్మాయి | కొయ్య | ఉయ్యాల |
| తొమ్మిది | కమ్మీలు | నెయ్యి | వెయ్యి |
| తమ్ముడు | తుమ్మెద | సుయ్యి | గొయ్యి |
